తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
3 మార్చి 2025 | పేజీలు : 08
Follow :





# తుంకిమేట్ల వార సంత
# అసౌకర్యాల చింత!

## ప్రత్యేక స్థలం లేక రోడ్డుపైనే క్రయవిక్రయాలు

- ప్రతి ఆదివారం ట్రాఫిక్‌కు తప్పని ఇబ్బందులు
- 20 గ్రామాల ప్రజలు రాక
- మండుటెండలో విక్రయాలు.. త్రాగునీరు లేక ఇబ్బందులు

**బొంరాస్ పేట, మార్చి 2 (జనం సాక్షి):** మండల పరిధిలో నిర్వహిస్తున్న వారాంతపు కూరగాయల సంతలో తుంకిమెట్ల సంత అంటే గుర్తుకొచ్చేది తాజా కూరగాయలు దొరుకుతాయని ప్రజల విశ్వాసం.కానీ కూరగాయల సంతలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. కూరగాయల సంత నిర్వహించేందుకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి నుండి కోస్గి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. అసలే ఆదివారం కావడంతో అటుగా వచ్చే వందలాది వాహనదారులకు రోడ్డుపైనే కూరగాయల క్రయవిక్రయాలు జరగడంతో ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ వారు కూరగాయల సంత వేలంపాట నిర్వహించగా నర్సింలు అనే వ్యాపారి రూ.1.70 లక్షలకు దక్కించుకున్నాడు.వేలంపాట ద్వారా సరైన ఆదాయం వస్తున్న సరైన సౌకర్యాలు లేకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలంలో ఎండలు మండుతున్న తరుణంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండలో కూర్చొని కూరగాయలు విక్రయిస్తున్న వారు త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు చుట్టూ పక్కల 20 గ్రామాల నుండి ప్రజలు కూరగాయలు కొనేందుకు ప్రతి ఆదివారం సంతకు వస్తూ ఉంటారు. రోడ్డుపై క్రయవిక్రయాలతో

లోపలి పేజిలో





## పోల్కంపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

లోపలి పేజిలో



## సృజనాత్మకతతో కూడిన 'పుష్పాలంకరణ'

- కళాశాలల మధ్య ఉత్సాహభరిత పోటీ
- మంత్రముగ్ధులైన సందర్శకులు



# రోడ్డుకు అడ్డంగా...
# అక్రమ నిర్మాణం

## అధికారులకు ముచ్చమటలు పట్టిస్తున్న గల్లీ లీడర్!?

- రాజకీయ పలుకుబడితో గతంలోనూ పలు అక్రమాలు
- స్థానికేతరులనుండి లక్షల్లో వసూలు... అయినా అడిగే దిక్కే లేదు!!

శేరిలింగంపల్లిలో రోజుకో కొత్తతరహా అక్రమం వెలుగు చూస్తూ ఓవైపు సభ్య సమాజాన్ని, మరోవైపు అధికార యంత్రాంగాన్ని తలలు పట్టుకునేలా చేస్తుండడం సర్వసాధారణంగా మారింది. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా సైతం ఎన్ని రకాలుగా గగ్గోలు పెట్టినా జరగాల్సిన దారుణం జరిగిపోతూనే ఉండడం... కొన్నాళ్లు తమ ఆవేదనను వెలిబుచ్చే ఆయా వ్యవస్థలు తదనంతరం దానిని మర్చిపోవడం రివాజుగా మారింది! ఇందులో విచిత్రం ఏమిటంటే కత్తికి రెండు వైపులా పదును అన్నట్టుగా సమస్య ఎటువైపు నుంచి మొదలై ఎటువైపు వచ్చి ఆగినా... అందులో రాజకీయపక్షాల ప్రస్తావన, రాజకీయ నేతల పరోక్ష ప్రమేయం సీన్ లోకి వస్తుండడం కొసమెరుపు!!

లోపలి పేజిలో



# నిబంధనలకు పాతర

## అనుమతులు రెండు...
### నిర్మాణం ఒకటి

- రోడ్డు లేని స్థలానికి అనుమతి
- ఆర్కిటెక్‌ను మందలించిన ఏసిపి
- నోటీసులిచ్చిన ఆగని అక్రమ నిర్మాణం

**మల్కాజిగిరి, మార్చి 2 (జనంసాక్షి) :** మౌలాలి డివిజన్ సంతోషిమానగర్ దేవాలయం పక్కన ఓ వ్యక్తి రెండు అనుమతులు తీసుకొని ఒకే భవనం నిర్మిస్తున్నాడు, రోడ్డు లేని స్థలానికి అనుమ తికి దరఖాస్తు చేసిన ఆర్కిటెక్ ను కార్యాలయానికి పిలిపించి అసిస్టెంట్ సిటీ ప్లానర్ మందలించినట్లు విశ్వాసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే సంతోషిమాత గుడి దగ్గర 450 గజాల స్థలంలో ఓ వ్యక్తివి రెండు డాక్యుమెంట్లు 200, 250 ఉన్నవి, రెండు డాక్యుమెంట్లకు రెండు అనుమతులకు టీజిబి పాస్‌లో ఆరునెలల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. అప్పుడున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి రోడ్ ఫేస్ ఉన్న ప్లాటుకు అనుమతులు మంజూరు చేసి దాని వెనకాల ఉన్న ప్లాటుకు రోడ్డు లేకపోవడంతో ఫైల్ ను రిజెక్ట్ చేశాడు. కొత్తగా వచ్చిన సెక్షన్ అధికారిని తప్పుదోవ పట్టించి రోడ్ ఫేసులో ఉన్న ప్లాట్ నుండి 12 ఫీట్ల రోడ్డును తీసి వెనక

లోపలి పేజిలో

# అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అధికారులకు బెదిరింపులు

## కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, మార్చి 2 జనం సాక్షి :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శ్రీ దుర్గా నగర్, శివం హిల్స్ కాలనీ నుండి ప్రగతి నగర్, ప్రియదర్శిని కాలనీ, కుంట్లూర్ రోడ్డుకు వెళ్లే ప్రధానమైన రోడ్డు గత 20 సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించి నూతన సీ.సీ రోడ్డును రూపాయలు 23.00 లక్షలతో నిర్మించుకున్న రోడ్డును జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, 15 కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులతో కలిసి కాలనీ సంక్షేమ సభ్యులు నామకరణం చేసిన కొప్పుల నరసన్న రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని కార్పొరేటర్లు చేసిన అభ్యర్థన మేరకు ప్రజలనుండి వస్తున్న టాక్సులను ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరడం తో ప్రతినెల జిహెచ్ఎంసి నుండి కోటి రూపాయల వరకు కనీస మౌలిక సదుపాయాలు కేటాయిస్తున్నారని అన్నారు. రోడ్డు బడ్జెట్ శాంక్షన్ కొరకు సహకరించిన మేయర్ విజయలక్ష్మి కి, గత కమిషనర్ అమరపాలి ఐఏఎస్ కి, స్వయంగా వచ్చి పర్యవేక్షించి వెంటనే సాంక్షన్ ఇచ్చిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

గత ప్రభుత్వంలో నాతో పాటు పనులను పర్యవేక్షించేందుకు, ఇతర మాధ్యమంలో వచ్చిన జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్బి, డిఈ, ఏఈ, డబ్ల్యూఐ, అధికారులకు ఎమ్మెల్యే పిఏ ఫోన్ చేసి మీరు కార్పొరేటర్ వెంట వెళ్ళకూడదు, వెళ్తే మీకు ట్రాన్స్ఫర్, సస్పెన్షన్లు ఉంటాయని అధికారులను బెదిరింపులకు గురి చేసి అధికారిని ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని అన్నారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత అధికారులకు స్వతంత్రం వచ్చింది. రాచరిక పాలన నుండి ఎమ్మెల్యే చెప్పు చేతల నుండి విముక్తి కలిగిందని అన్నారు. మరో సంవత్సర కాలంలో మిగిలి ఉన్న పనులను పూర్తిగా సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్, మాధవ రెడ్డి, రాజేశ్వరి, కృష్ణ గుప్తా, నక్క రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, నర్సింహా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, దామోదర్, లక్ష్మా రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, హరి ప్రసాద్, నరసింహుడు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

- పిడబ్ల్యుడి రోడ్డు నుండి అనంతపూర్ మీదుగా పాలబాయితండా వరకు బీటి రోడ్డు మంజూరు



**బొంరాస్‌పేట,మార్చి2(జనంసాక్షి):** మండల పరిధిలోని అనంతపూర్ మీదుగా పాలబాయి తండాకు గత కొన్ని ఏండ్లుగా బీటీ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కనీసం అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు మహేందర్ సింగ్ తీసుకెళ్లడంతో ఎట్టకేలకు 900 మీటర్ల రోడ్డు రూ. ఒక కోటి 28 లక్షల 50 వేలు బిటి రోడ్డు నిర్మాణానికి మంజూరు కావడం జరిగింది.దీంతో ఆదివారం తండావాసులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు మహేందర్ సింగ్, నాయకులు ధర్మేందర్ సింగ్ చందర్ నాయక్, హనుమంతు నాయక్, మహదేవ్ సింగ్, రఘు, వీజేష్, శ్రీను, సూర్య, రాహుల్ ,మల్లేష్ ,శంకర్ నాయక్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**షాబాద్ (జనం సాక్షి):** అతివేగంతో వాహనాలు నడపడం వల్ల వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం మల్లాపూర్ తాండ కొత్తూరు మండలంకు చెందిన మెగావత్ నందు (27) షాబాద్ మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో వివాహ శుభకార్యానికి వచ్చి అతని పల్సర్ బైక్‌పై తిరుగు ప్రయాణంలో శంషాబాద్ వైపుగా వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న షైన్ బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు అతివేగంతో ఒకదానికొకటి వేగంగా తగిలిన క్రమంలో మెగావత్ నందు తీవ్రమైన గాయాలు కాగా హుటాహుటిగా షాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శతగాత్రున్ని వెంటనే అంబులెన్స్ లో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు వైద్యులు నిర్ధారించగా, మృతుని భార్య ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టారీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# తిరుమలలో అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

## మౌలాలి ద్వారకామయి భజన మండలి

**మల్కాజిగిరి,(జనంసాక్షి) :** తిరుమలలో ఫిబ్రవరి 1 నుండి 2 వరకు జరిగిన అఖండ హనుమాన్ చాలీసా పారాయణం లో వినాయక నగర్ డివిజన్ కు చెందిన ద్వారకమై భజన మండలి పాల్గొంది. యుగ తులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ద్వారకమై భజన మండలి వ్యవస్థాపకులు రామిడి శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 200 మంది పారాయణ బృందం ఇందులో పాల్గొని 24 గంటల అఖండ పారాయణం విజయవంతం చేశారు. తిరుమలలో ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు.

# ఈర్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల, మార్చి 02 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ జిఎస్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక సదుపాయాల కృనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్డు నిధులు మంజూరు చెసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు నర్సింలు మాజీ సర్పంచ్ ముత్తంగి శ్రీనివాస్, కులగల శ్రీనివాస్, మున్నూరు శివకుమార్, చుక్కల రాఘవేందర్, చుక్కల సురేందర్ గౌడ్, కొండ సురేష్, కొలగల ప్రసాద్, చుక్కల శ్రీహరి, కుమ్మరి శ్రీనివాస్, మైండ్ల రామస్వామి, కులగల భాస్కర్, వనం అనంతరెడ్డి, చుక్కల రాజేష్, పకీర్, ఖాజా, కుమ్మరి బిక్షపతి, పామైన పరమేష్, గోప్లారం శివశంకర్ గౌడ్, కులగల రాజు, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఉద్యోగం బాధ్యతాయుతమైన హెూదా

## పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**బోడుప్పల్-జనంసాక్షి :** టీచర్ ఉద్యోగం భావోద్వేగం తో కూడిన బాధ్యతా యుతమైన హెూదా అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీర్జాదిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యస్.జీ.టీ శేషం రమాదేవి గారి ఉద్యోగ విరమణ అభినందన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ, పర్యటక యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పవిత్రమైన ఉపాద్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్‌లో ఎందరో పేదింటి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాద్యాయురాలు శేషం రమాదేవి సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, మేడిపల్లి, ఘట్కేసర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంప్‌లను ప్రజలు.. సద్వినియోగం చేసుకోవాలి




**బోడుప్పల్-జనంసాక్షి :** ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలా నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్, యాదగిరి మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సహాయం



**యాచారం,మార్చి 2 (జనం సాక్షి) :** మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి కర్ణాకర్, కందికంటి ప్రవీణ్, యంజాల ఈశ్వరయ్య, ముచర్ల లక్మీ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్ క్షతగాత్రులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతి బాధితునికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, బిఆర్ఎస్వి యాచారం మండల ప్రధాన కార్యదర్శి వర్త్యావత్ గణేష్, సీనియర్ నాయకులు యంజాల వెంకటేష్, మూలి శివ, మూలి సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ కొండా మాధవ రెడ్డి సేవలు చిరస్మరణీయం




**హైదరాబాద్, (జనంసాక్షి):** నరేంద్ర దామోదర్ జాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు, సావిత్రీ బాయి ఫూలే పూణే విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ ఎకనామిస్ట్‌బీ జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన వార్షిక జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారక ఉపన్యాసం “55 సంవత్సరాల రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బి.ఆర్ పాత్ర” అనే అంశంపై హైదరాబాద్, దోమల్‌గూడలోని ఏవీ కళాశాలలో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్యక్షత వహించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

### మాజీ డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి2(జనం సాక్షి) :** హైదర్ షాకోట్ భాగ్యనగర్ కాలనీలోని విజయలక్ష్మి గణపతి దేవాలయ 17వ వార్షికోత్సవం విజయవంతంగా జరిగింది. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్ రెడ్డి హాజరై దేవాలయ ఉత్సవ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు.



## కొడంగల్ ముదిరాజ్ భవన్‌కు నిధులు కేటాయించండి

**కొడంగల్, మార్చి 02(జనం సాక్షి):** కొడంగల్ ముదిరాజ్ భవన్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ ముదిరాజ్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు ముదిరాజ్ భవన్ కి. మరుగుదొడ్లు.హాల్ గదులు.ఫంక్షన్ హాళు ..సేవాలాల్ భవన్ పక్కన ప్రహరీ గోడ నిర్మాణం.మిషన్ భగీరథ వాటర్ నిర్మాణాల కోసం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం నిధులు కేటాయించే మంచి వ్యక్తికి వ్యక్తిత్వం ఉందని తమ అభ్యర్థిస్తున్నామని అన్నారు.ఇప్పటి వరకు అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలియజేశారు.కార్యక్రమంలో కొడంగల్ ముదిరాజ్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, బాలయ్య, నర్సప్ప, నర్సిములు, బాల్ రాజ్, వెంకట్ రాములు, పకీరప్ప, రాంచందర్, హన్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంతారంలో మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చేవెళ్ల మహిళా ఎస్ ఐ వనం శిరీష

**చేవెళ్ల,మార్చి 02 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేఘ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు కు గ్రామంలో విశేష స్పందన లభించింది. అంతారం గ్రామ ప్రజలు ఆరోగ్య పరీక్షల నిర్వహించారు. పరీక్షలు చేసిన అవసరమైన వారికీ ఉచితంగా మందులు పంపిని చెశారు. ఈ క్యాంపుకు చేవెళ్ల మహిళా ఇన్స్పెక్టర్ శిరీష చీఫ్ గెస్ట్‌గా హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ...ఆరోగ్య సేవలు నిర్వహిస్తున్న బిగ్ టీవీ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో వైద్య సేవలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వైద్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందాలన్న సదుద్దేశంతో యువ నాయకులు వెంకటేష్ బాబు మరియు గణపురం తరుణ్ ప్రత్యేక చొరవ తీసుకోని శిబిరానికి సహకరించడం సంతోష కరమన్నారు. ఈ మెడికల్ క్యాంపు ముఖ్యంగా వయోవృద్ధులకు టౌన్ కు వెళ్లలేని వారి ఆరోగ్యానికి తోడ్పడుతుందన్నారు. నిర్వాహకులు సమాజసేవ కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంతారం గ్రామస్తుల ఆరోగ్యరీత్య క్యాంపు ఏర్పాటుకు సహకరించిన కావలి వెంకటేష్ బాబును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ భవిష్యత్తు సమాజ మనుగడకు నాంది





- శారీరక మానసిక అభివృద్ధికి క్రీడలు దోహదపడతాయి
- పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చి 02 (జనంసాక్షి) :** భూగర్భ జలాల పరిరక్షణ, అందుకు తోడ్పాటు అందించే చెరువుల పరిరక్షణ భవిష్యత్తు సమాజం మనగడకు నాంది పలుకుతుందని... మనిషి జీవనాధారానికి ప్రధాన వనరులుగా నెలకొనివున్న చెరువుల పరిరక్షణకు తాను నిర్ద్వంద్వంగా కట్టుబడి ఉన్నానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ పరిశ్రమ ప్రత్యేక నిధులతో చేపడుతున్న గురునాథం చెరువు సుందరీ కరణ పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆదివారం వారం అరికెపూడి పరిశీలించారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కార్యక్రమంలో భాగంగా లక్షల రూపాయల అంచనావ్యయంతో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ పరిశ్రమ నూతనంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన కొనియాడారు. మనిషి మనుగడకు మూలాధారమే జలమని, భవిష్యత్తు సమాజ పురవృద్ధికి భూగర్భ జలాలు, నేటి వనరులు అత్యంత కీలకం కానున్నాయని గాంధీ వివరించారు. గురునాథం చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేపట్టడం జరుగుతుందని, చెరువులో కలుషితనీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మళ్లింపు పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరడం జరుగుతుందన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలను చేపెట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అరికెపూడి, ఉప్పలపాటి తెలియచేసారు.

క్రీడలు, క్రీడ సంబంధ కార్యక్రమాలు మనిషి మానసిక, శారీరక సంసిద్ధత, సమతుల్యానికి దోహదపడతాయని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈమేరకు మాదాపూర్ డివిజన్ పరిధి మాతృ శ్రీ నగర్ కాలనీలో మాతృ శ్రీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ కావూరి, సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృశ్రీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ఎంఆర్ డబ్ల్యుఏ) 4వ ఎడిషన్ 5కె రన్ కార్యక్రమంలో భారత మాజీ అంతర్జాతీయ క్రికెటర్ మరియు మాజీ బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్ కె ప్రసాద్ తోకలిసి రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతృ శ్రీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించడం చాలా అభినందనియమని, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో యాంత్రికంగా మారిన జీవితానికి నూతన ఉత్సాహాన్ని అందించడానికి శారీరక శ్రమతో కూడిన క్రీడలు, వినోదాన్ని అందించగలిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మనిషి మెదడు, శరీరం అనుసంధానంతో పని చేయడానికి శారీరక శ్రమ ఎంతో అవసరమని, వీలైనంతవరకు మానసిక దృఢత్వాన్ని అందించే శారీరక శ్రమను క్రీడల ద్వారా అందుకోవడానికి ప్రయత్నించాలన్నారు. పోటీ అనంతరం విజేతలకు బహుమతులను ఎంఎస్ కె ప్రసాద్, పిఎసి చైర్మన్ అరికపూడి తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృ శ్రీ నగర్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కుందన సంగీత నిలయ విద్యార్థుల సంగీత కచేరీ

**మొయినాబాద్ మార్చి 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలనుంచి 7 గంటలవరకు చిలుకూరు దేవాలయ సన్నిధిలో ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి సమక్షంలో కుందన సంగీత నిలయ విద్యార్థినీ విద్యార్థులందరూ సంగీత కచేరీని కదురమ్యంగా స్వామివారి ముందు గానం చేశారు ఈ సందర్భంగా కుందన సంగీత నిలయ వ్యవస్థాపకులు సతీష్ సాలూరి మాట్లాడుతూ అనేక సందర్భాలలో ఎన్నో సంగీత కచేరీలు నిర్వహించిన అనుభవం ఉన్నా, ఈ దివ్య పుణ్యదైవ సన్నిధానాన వారి శిష్య బృందంతో గానాన్ని మహాభాగ్యంగా అభివర్ణించారు. అదేవిధంగా ఈ సంగీత కార్యక్రమాన్ని ఎక్కడెక్కడి నుంచి వచ్చిన భక్తులందరూ సంగీత గానం విని ఎంతగానో సంతోషంగా ఉందని పరవశులైనారు. ఈ సంగీత కచేరీలు ఆలయ ప్రధానార్చకులు శ్ రంగరాజన్ గారితో పాటు, స్వామి వారి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , పండితులు తదితరులు పాల్గొన్నారు.

## సోమనాథ్ మహారాజ్ ఆలయానికి నిధులు మంజూరు



**బషీరాబాద్,మార్చి 02 (జనంసాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలోని భోజ్యా నాయక్ తండాలో సోమనాథ్ మహారాజ్ ఆలయం ఆవరణలో నూతన మరుగుదొడ్ల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని దేవాలయ పూజారి,భక్తులు కోరగా మాజీ శాసనసభ్యులు యం.నారాయణ రావు తనయుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రోహిత్ మహారాజ్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో,వెంటనే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి నిమిత్తం 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు.దేవాలయ పూజారి,గ్రామస్తులు,మాజీ సర్పంచు శాంతి గోపాల్ కలిసి పనులు ప్రారంభించారు.గ్రామస్తులు,దేవాలయ పూజారి,భక్తులు,గ్రామస్తులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే యం.నారాయణ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోహిత్ మహారాజ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



**ఉప్పల్ మార్చి 2 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్లోని కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.అని శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి తో పాటు తదిరులు పాల్గొన్నారు.

## అడుగంటిన భూగర్భజాలాలు

ఉప్పల్ మార్చి 2 ( జనం సాక్షి): ఉప్పల్ పరిధిలో ఫిబ్రవరి నెలకు సంబంధించి భూగర్భజలాల రిపోర్టు విడుదలైంది. గతేడాది 13.05 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు, ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నాటికి 12.78 మీటర్ల లోతులో ఉన్నట్లు భూగర్భ జల శాఖ తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 0.27 మీటర్ల ఎత్తులోనే భూగర్భజలం లభ్యమై మెరుగ్గా ఉన్నట్లు పేర్కొంది. కానీ.. జనవరి నెలతో పోలిస్తే భూగర్భజలం తగ్గింది.

# శ్రీరామ్‌నగర్ రోడ్డులో అడ్డంగా అక్రమ నిర్మాణం

**శేరిలింగంపల్లి, మార్చి 2 (జనంసాక్షి) :**

**శ్రీరామ్ నగర్ నడిరోడ్డుపైనే అడ్డంగా వెలిసిన అక్రమ నిర్మాణం...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ ప్రాంతం మంచి ఆవాసయోగ్యంగా వెలుగొందుతుండడం, ఇక్కడ భూములకు విపరీతమైన ధరలు ఉంటుండడంతో చాలామంది ఈ ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ముందుకొస్తుండ డంతో ఇక్కడ విపరీతమైన అపార్ట్మెంట్‌లు, హైరైజ్ భవన సముదాయాలు కుప్పలు తిప్పలుగా వెలుస్తుంటాయి. కాగా శేరి లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గతంలో ఏర్పాటు చేసుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం శ్రీరామ్ నగర్ కాలనీ రోడ్డు విస్తరణలో ఉంది. దీంతో అక్కడ అక్రమంగా నిర్మించిన ఓ వాణిజ్య భవనం ప్రస్తుతం రోడ్డు వైండింగ్‌లో తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిని సాకుగా తీసుకున్న ఓ స్థానిక లీడర్ ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ, పార్టీ నేతల పేరు చెప్పుకొని స్థానికంగా హల్ చల్ చేయడమే కాకుండా శ్రీరామ్ నగర్ కాలనీ పరిధిలో శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్న స్థానికేతరులను మచ్చిక చేసుకుని నయాన్నో భయాన్నో వారికి కలిగే ఇబ్బందులను తొలగింప చేస్తానని నమ్మబలుకుతూ అందినకాడికి దండుకోవడం పరిపాటిగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన వాణిజ భవనానికి తాను అండగా నిలబడతానని, తానుంటే మరెవరు ఆ ఛాయాలకు కూడా రారని సదరు భవన యజమానిని ఒప్పించుకొని అతని వద్ద నుండి భారీ మొత్తం వసూలు చేయడం జరిగిందని పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**"గతంలోనూ ఇదే తంతు... బెదిరిపోతున్న అధికారులు!?**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం శేరిలింగంపల్లి నియోజక వర్గ ముఖ్య నేతల, ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పుకొని సదరు గల్లి లీడర్ అనేక అక్రమాలకు పాల్పడినట్లు బలమైన వాదనలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో స్థానికేతరులైన మార్వాడీలు, ఇతర రాష్ట్రాల ప్రజలు తమకు ఇళ్ల విషయంలో ఏర్పడే ఇబ్బందులను శ్రీరామ్ నగర్ ప్రాంత గల్లీ లీడర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని, అప్పట్లో సైతం రాజకీయ పెద్దల, శేరిలింగంపల్లి ప్రధాన తలకాయల పేర్లను వాడుకొని అనేక సందర్భాలలో శేరిలింగంపల్లి రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారుల తో వాగ్వాదాలకు, బెదిరింపులకు దిగి ఆయన పట్టుకున్న భవనాల వైపు అధికారులను కనీసం కన్నెత్తి కూడా చూడనంత భయం లోకి నెట్టేయడం జరిగినట్లు శ్రీరామ్ నగర్ వాసులు స్పష్టం చేస్తున్నారు. ఆ గల్లీ లీడర్ సీన్లోకి దిగిండంటే ఒక్కో భవనానికి కనీసం 30 నుండి 40 లక్షలు వసూలు చేస్తుంటాడని, ఇందులో విచిత్రం ఏమిటంటే సంబంధిత అధికారులు సైతం అతని పేరును బాహాటంగా వాడుకొని అక్రమాలు, ఆక్రమణల విషయంలో చేతులెత్తేస్తుండడం పెద్ద గూడుపుఠాణిని తలపిస్తుందని వివిధ అసోసియేషన్లు, రాజకీయ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. కాగా ప్రస్తుతం శ్రీరామ్ నగర్ రోడ్డు వైండింగ్ లో ఉన్న భారీ వాణిజ్య భవనం గల్లీ లీడర్ పలుకుబడికి దాసోహం అంటూ నిలబడి పోతుందా... అధికారుల విద్యుత్ ధర్మానికి కుప్పకూలుతుందా అనేది లక్ష డాలర్ల ప్రశ్నగా శ్రీరామ్ నగర్ వాసులను వెంటాడుతోంది. ఏది ఏమైనా చోటామోటా లీడర్లంతా రాజకీయ పెద్దలు, ప్రజా ప్రతినిధుల పేర్లను బాహాటంగా వాడుకోవడం, అధికారులు సైతం చోద్యం చూస్తూ చేతులెత్తేయడం భవిష్యత్తు సమాజానికి మంచి సందేశం కాదని, కాలయాపన లేకుండా శేరిలింగంపల్లిలో కొనసాగుతున్న అక్రమాలపై ఉక్కు పాదం మోపి అవినీతిని అంతం చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తున్నారు.

# తుంకిమేట్ల వార సంత.. అసౌకర్యాల చింత!

ప్రజలు ఎగబడి కొనుగోలు చేయడంతో ఇదే అదునుగా భావించిన జేబుదొంగలు గతంలో చరవాణిలు,డబ్బులు దొంగిలించిన సంఘట నలు చోటు చేసుకున్నాయి.పోలీసు సిబ్బంది సంతలో గస్తీ ముమ్మరం చేయాలని, అధికారులు స్పందించి సంతలో సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఆదివారం సంతకు కూరగాయలు అమ్మడానికి వస్తున్న.. త్రాగునీటి సౌకర్యం, కల్పించి ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే బాగుంటుంది.



**- నర్సింలు కూరగాయల విక్రయదారుడు**

కూరగాయలు కొనుగోలు చేసేందుకు ప్రతి ఆదివారం సంతకు వస్తూ ఉంటాను. దివ్యాం గుడినైనా తనకు రోడ్డుపై అమ్మకాలు జరప డంతో ఇబ్బందికరంగా మారింది. ప్రత్యేక స్థలం కేటాయిస్తే బాగుంటుంది.



**- రవీందర్ నాయక్ మేడిచెట్టుతాండ**

రద్దీగా ఉండే కూరగాయల సంతలో దొంగలు చేతివా టం ప్రదర్శిస్తున్నారు. పోలీ సులు పెట్రోలింగ్ ముమ్మ రం చేస్తే బాగుంటుంది.



**- ఇస్వప్ప తుంకీమెట్ల**

ప్రత్యేకంగా కూరగాయల సంత కోసం రైతు వేదిక సమీపంలో స్థలం కేటాయించారు. ప్రత్యేక స్థలంలో కూరగాయల సంత ఏర్పాటుకు సంబంధించి అధికారులకు ప్రతిపాదనలు పంపించాము.ఆదేశాలు వస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.



**- రాజేష్ పంచాయతీ కార్యదర్శి**



# నిబంధనలకు పాతర

ప్లాటుకు అనుమతులు తీసుకున్నాడు. బిల్డింగ్ నిర్మాణదారుడు వెనక ప్లాటును రోడ్డు ఫేస్ ప్లాటును మొత్తము కలిపి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టాడు. దీంతో స్థానికులు మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. వెంటనే స్పందించిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాల శ్రీనివాసరావు ఆ నిర్మాణానికి నోటీసులు జారీ చేశాడు. అనుమతులు తీసుకున్న ఆర్కిటెక్ నోటిస్ తో కార్యాలయానికి వచ్చి వివరణ ఇచ్చుకోవడానికి ప్రయత్నించగా మందలించినట్లు తెలిసింది. మరొకసారి ఇలాంటి అనుమతులకు దరఖాస్తు చేస్తే లైసెన్స్ క్యాన్సిల్ చేయిస్తానని హెచ్చరించినట్లు విశ్వాసనీయ సమాచారం. అనుమతులు తీసుకున్న విధంగానే నిర్మాణాలు చేయాలని లేదంటే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించినట్లు సమాచారం.

**నోటీసులు జారీ చేసిన ఆగని అక్రమ నిర్మాణం...**

అనుమతులు పొందిన విధంగానే నిర్మాణాలు చేపట్టాలని హెచ్చరించిన అవేమీ పట్టించు కోకుండా యధావిధిగా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**సెక్షన్ అధికారి సంగీత...**

నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నట్లు మా దృష్టికి రావడంతో వెంటనే నోటీసులు జారీ అనుమతులు తీసుకున్న విధం గానే నిర్మాణం చేయాలని సూచించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం చేపడితే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు.



# సివిల్' సమస్యను కోర్టులో తేల్చుకోవాలని సూచించాం

**వార్తా కథనాన్ని ఖండించిన అల్వాల్ పోలీసులు**



**మేడ్చల్ జిల్లా (జనంసాక్షి) :** పోలీస్ స్టేషన్‌లో సివిల్ పంచాయతీలు అనే శీర్షికన జనంసాక్షిలో ఆదివారం ప్రచురితమైన కథనాన్ని అల్వాల్ పోలీసులు ఖండించారు. సెటిల్‌మెంట్లు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలు సరికాదని, బాధితులకు చాలా స్పష్టంగా కోర్టులోనే తేల్చుకోవాలని సూచించామని పేర్కొన్నారు. డబ్బుల విషయంలో గొడవ పడొద్దని ఇరువురికి సూచించామన్నారు. ఈ విషయాలు తెలుసుకోకుండా పోలీసులపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దని, ప్రజల్లో అపనమ్మకాన్ని కలిగించొద్దని సూచించారు. న్యాయం కోసం ఎవరొచ్చినా చట్టపరంగానే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అల్వాల్ పోలీసులు స్పష్టం చేశారు. 'సివిల్ పంచాయతీలు, సెటిల్‌మెంట్‌లు' అనే అంశాన్ని మరొకసారి ఖండిస్తున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోల్కంపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం, మార్చ్ 2(జనం సాక్షి) :** మండలం పోల్కంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరనికి చెందిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు ముందుగా సరస్వతి ఫోటోకి దీపారాధన చేసి తరువాత చనిపోయిన ముగ్గురు మిత్రులకు నివాళి అర్పించారు అలాగే గురువులకు సన్మానము చేసారు. గురువులు హెడ్ మాస్టర్ అబ్బయ్య సారు మాట్లాడుతూ అన్నిటికి మించిన బంధం స్నేహ బంధం అని కులమాతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి ఉండాలని ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని సూచించారు, లింగప్ప సారు మాట్లాడుతూ విద్యార్థులను చూసి చాలా సంతోషించారు. మీరుఉన్నత శిఖరాలకు ఉండాలని సూచించారు. డేవిడ్ సార్ మాట్లాడుతూ పోల్కంపల్లి లో ఉన్నత పాఠశాల లేక విద్యార్థులు రాయపోల్ వెళ్ళేవారని అలాంటి పరిస్థితి లో రాఘవ రావు గారి చొరవతో 1994 లో ఇంత పెద్ద స్కూల్ నిర్మించి ఇచ్చిన మారం రాజు రాఘవ రావు గారికి ఎల్లప్పుడు ఋణపడి ఉండాలని సూచించారు.తెలుగు పండిట్ బాలరాజు సారు తన పదునైనా మాటలతో తెలుగు పద్యాలు పాడి వినిపించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు మరియు విద్య వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతతో కూడిన 'పుష్పాలంకరణ'

**హైదరాబాద్ :** కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) సృజనాత్మకతతో కూడిన పుష్పాలంక రణకు వేదిక అయింది. ఈ ఇనిస్టిట్యూట్ అంతర్ కళాశాలల పుష్పాలంకరణ పోటీ నిర్వహించింది. ఈ పోటీ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ఆతిథ్య రంగంలో పుష్పాలంకరణ అవసరాన్ని తెలియజేసింది. ఈ పోటీలో మొదటిసారి ప్రొఫెషనల్ విభాగాన్ని ప్రవేశపెట్టారు. ప్రముఖ హోటళ్ల నుంచి వచ్చిన ప్రొఫెషనల్ ఫ్లోరిస్టు, నైపుణ్యం కలిగిన కళాకారులు అద్భుతమైన పుష్ప అలంకరణను ప్రదర్శించారు. వాళ్ల కళా తృష్ణ ఆతిథ్య రంగాన్ని అభ్యసించే వారికి మార్గదర్శకంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో హైదరాబాదులోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా, రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్మెంట్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, కలినరీ ఆర్ట్స్ వంటి ప్రముఖ విద్యా సంస్థలతో పాటు చెన్నైకి చెందిన అమీర్తా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు కూడా హాజరయ్యారు. ఫ్రీ స్టైల్, ఫ్లవర్ డెకరేషన్, ఇకెబానా, బొకే మేకింగ్ వంటి విభాగాల్లో పోటీదారులు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి దానిని సృజనాత్మకత, రంగుల సమతుల్యతను పరిగణనలోకి తీసుకొని మూల్యాంకనం చేశారు. వైవిధ్యభరితమైన ప్రదర్శనలు, ఉత్సాహపూరిత పోటీతో ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఆతిథ్య రంగంలో ప్రతిభ, నైపుణ్యాలు పెంచుకునేందుకు ఐహెచ్ఎం-హైదరాబాద్ చేసిన కృషిని ఇది మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది.

ఈ పోటీలో ప్రముఖ పరిశ్రమ నిపుణులు జ్యూరీ సభ్యులుగా ఉన్నారు. వీరిలో ప్రఖ్యాత ఇకెబానా మాస్టర్ హెూ-కికు ఏ వినీతా సునీల్ కుమార్, హెూకా సుకన్యా రెడ్డి, ఇతర ప్రసిద్ధ ప్రొఫెషనల్లు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలు ప్రతి దానిని జాగ్రత్తగా పరిశీలించారు. పోటీదారుల కళాత్మక నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, సూక్ష్మమైన పనితనాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఐహెచ్ఎం -హైదరాబాదు ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆతిథ్యం, ఈవెంట్ డెకార్లో పుష్పాలంకరణ పాత్ర కీలకమన్నారు. ఈ పోటీ విద్యార్థులకు తమ కళాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి అద్భుతమైన వేదికగా నిలుస్తుందన్నారు. మంచి అతిథి అనుభూతిని కలిగించడంలో అలంకరణ ప్రధానమైన అంశమన్నారు.

# ఘనంగా డోకూరు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహణ**



**తలకొండపల్లి మార్చి 02(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రథసారథి,పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజా నాయకుడిగా అనతి కాలంలోనే గుర్తింపు పొందిన డోకూరు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో డోకూరు ప్రభాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో బస్టాండ్ కేంద్రంలో ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పండ్లను పంచిపెట్టారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ..డోకూరు ప్రభాకర్ రెడ్డి,కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి,జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యువజన కాంగ్రెస్ నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.